LVPEI
So that all may see
ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

# అనుభవం...

మే 2016

## ఘౌసియల్ రెటీనా వేర్పాటు



ఒక చిన్న విందు 13 ఏళ్ళ ఘౌసియల్ బేగం హజ్రత్ జీవితానికి పీడకలగా మారింది. సీలింగ్ ఫాన్ పైనుంచి ఒక్కసారిగా కిందపడి ఆమె కుడికన్నుకు తీవ్ర గాయమయింది. పిల్లల డాక్టరు చేసిన అత్యవసర చికిత్స వలన రక్తస్రావం ఆగి, నొప్పిని నియంత్రించింది కానీ దాని ఫలితంగా ఆమె చూపు తగ్గడం మొదలై, స్కూలులో ఆమె చదువుకు అవరోధమయింది. పూర్తి అంధత్వం రాగలదన్న భయంతో ఆమె కుటుంబం హైదరాబాదులో ఎన్నో ఆసుపత్రులకు వెళ్ళారు. కానీ చికిత్స ఖర్చు నిరోధకమయింది. అంతలో ఎవరో వారికి ఎల్‌విపిఇఐ కు తీసుకువెళ్ళమని సూచించారు. డా రాజా నారాయణన్ రెటీనా వేర్పడిందని గుర్తించి, అక్టోబర్ 2015 లో సిలికాన్ ఆయిల్ జెల్ ఉపయోగించి విట్రెక్టెమీ శస్త్రచికిత్స చేసారు.

ఈ రోజు అద్భుతంగా ఘౌసియల్ తన దృష్టిలో 60% తిరిగి పొందగలిగింది. కంటినుంచి సిలికాన్ ఆయిల్ తీసివేసిన తరువాత చూపు మరింత మెరుగుపడుతుందని ఆమె తల్లి మరియు ఆమె మామ మొహమ్మద్ క్వనేరుద్దీన్ ఆశ పడుతున్నారు. ఒంటరిదైన ఆమె తల్లి సరసమైన ఖర్చులో చికిత్సను అందించిన ఎల్‌విపిఇఐకు, డాక్టరుకు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.

## పటాపంచలైన సూర్యనారాయణ చీకటి



"ఒక చిన్న దుర్ఘటనలో నా కళ్ళజోడు గాజుముక్క నా కంట్లో గుచ్చుకున్నది. ఆ తరువాత నేను చూడలేకపోయాను. భరించలేని నొప్పి. స్థానిక ఆసుపత్రివలన లాభం లేకపోయింది. కానీ, ఎల్‌విపిఇఐ విజయవాడలో చికిత్స చేయించుకున్న ఐదు నెలలలో డా విశాల్ రావల్ నాకు రెండు శస్త్రచికిత్సలు చేసిన తరువాత పోయిన నా చూపు ఆశ్చర్యకరంగా తిరిగి వచ్చింది." అన్నారు ఆంధ్రప్రదేశ్ తణుకుకు చెందిన మోపిదేవి వీర వెంకట సూర్యనారాయణ.

సూర్యనారాయణకు ఒక రవాణా కంపెనీ ఉన్నది. తన భార్య, ముగ్గురు పిల్లల సహాయంతో ఆయన దీనిని నిర్వహిస్తున్నారు. గాయపడిన రెటీనా వలన చూపు పోతుందేమోనన్న భయం తీరడంతో ఆయన భవిష్యత్తువంక ఆశాజనకంగా ఎదురుచూస్తున్నారు. డా రావల్ మరియు ఎల్‌విపిఇఐకి ఎంతో రుణపడి ఉన్నానంటున్నారు ఆయన.

ప్రియమైన డా జి ఎన్ రావ్

మీ పట్ల మరియు మీ సంస్థ పట్ల నా హృదయపూర్వక ప్రశంసలు మరియు గౌరవాన్ని తెలియజేయడానికి నేను ఈ వ్యక్తిగత లేఖను రాస్తున్నాను. ఏప్రెల్ 16వ తేదీ ఉదయాన్నే ఆసుపత్రిలో అడుగుపెట్టిన నేను ఆహ్లాదకరంగా సంభ్రమం చెందాను. నాకు బెదురుగా అనిపించలేదు. ప్రధాన ద్వారం వద్ద ఉన్న భద్రతా సిబ్బందినుంచి నేను డా రమేష్ కేకున్నయ మరియు డా ప్రవీణ్ కృష్ణలను కలిసేవరకూ చూసిన మీ సిబ్బందిలో ప్రతివారిలో ఒక బాధ్యతాయుతమైన స్వయం భావనను నేను అనుభూతి చెందాను.

డా ప్రవీణ్ కృష్ణ నాకు చేయబోయే శుక్ల ప్రక్రియ ప్రయోజనాలు మరియు సమస్యలను వివరంగా తెలియజేసి, నాకు ధైర్యం కలిగించారు. ప్రక్రియ జరుగుతున్నంతసేపూ తాను ఎలా, ఏమిటి చేస్తున్నారో ఎప్పటికప్పుడు నాకు చెప్పారు.

నా ప్రాథమిక పరీక్షలు జరుగుతున్నప్పుడు, అద్భుతమైన పచ్చని ప్రకృతి, ఎత్తైన పైకప్పు మరియు గోడలపై అత్యద్భుతమైన అలంకారాలున్న సౌకర్యవంతమైన అత్యాధునిక సైట్ సేవర్స్ లౌంజ్‌లో వేచి ఉండే అవకాశం లభించింది. మీ కలలు మరియు దృష్టి ఏ విధంగా ఈ సుప్రతిష్ఠ మందిరంగా రూపొందిందో చదివాను. మీ ధార్మిక కార్యక్రమాలలో పాల్గొనాలని ఉన్నప్పటికీ, నేను అధిక విరాళాన్ని ఇవ్వలేను. కానీ, మా వినయపూర్వక విరాళాన్ని స్వీకరించి, అవసరమైన విధంగా ఉపయోగించితే నేను, నా భార్య ఎంతో తృప్తి చెందుతాము. 1 లక్ష రూపాయల చెక్కును జతపరుస్తున్నాను.

అభినందనలతో,

**లక్ష్మీష్ ఆచార్య**
**వనితా ఆచార్య**